తారాబలం-చంద్రబలం

6-9-59 మొదలు 12-9-59 వరకు

గ్రహస్థితి

సింహంలో సూర్య, బుధ, శుక్రులు, కన్యలో కుజ, రాహువులు, వృశ్చికంలో గురువు, ధనస్సులో శని, మీనంలో కేతువు, చంద్రుడు, తులా వృశ్చిక ధను ర్మకరాలలో—

బంగారం ధర 8, 9, 10 తేదీలలోకన్నా 11, 12 తేదీలలో పెరుగుతుంది.

వేడుకవగవున్ను, నూనె, దరలు ఈవారం అంతా కొంతవరకు తేజేలో వుంటవి.

మేషం

ఈవారం గ్రహసంచారం చాలా అనుకూలంగా వుంటుంది. పెద్ద పెద్ద వ్యవహారాలు తృప్తికరంగా పరిష్కారం అవుతవి. అప్పులు చెయ్యటం యివ్వటం, యీ సందర్భాల్లో యింతకుముందు వచ్చిన వివాదాలు తీరిపోతవి. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. సంఘంలో హోదా, గౌరవం వృద్ధి అవుతవి. డబ్బువిషయంలో చాలా సంతృప్తికరమైన మార్పులు వస్తవి. వారం రెండవభాగంలో పుణ్యయాత్రా ప్రయాణాలు సాగుతవి. 8, 9, 10 తేదీలలో ధనదాయం, శుభకార్యాలు.

వృషభం

బంధువులలో మిత్రులతో కలిసి వింధులు, వినోదాలు, అనుభవించగలుగుతారు. మీరు ఈ వారం డబ్బువిషయమై ఎప్పటి కప్పుడు శ్రమ, పడవలసివస్తూ వుంటుంది. అయితే, డబ్బులేక నిలిచిపోయినవని ఏదీవుండదు. ఈవారం స్త్రీరాస్తి అభివృద్ధి చేసుకొనటానికి బాగా అనుకూలంగా వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధిగల మార్పులు వస్తవి. అధికారులు సహాయపడతారు. 6, 7, తేదీలలో అనారోగ్యం, ప్రయాణాలు.

మిథునం

ధర్మానికీ, న్యాయానికీ, భయపడుతూ కొంత అసౌఖ్యానికి గురికావటం జరుగుతుంది. అయినా విజయం, కీర్తి లభిస్తవి. బంధువుల రాకపోకల తాకిడి యెక్కువ. స్త్రీరాస్తి విషయంలో ఈవారం విరోధాలు రావటం, విశేషంగా డబ్బు ఖర్చుచేయటం జరుగుతుంది. దేహారోగ్యం విషయమై యెక్కువ జాగ్రత్తగా వుండాలి. నాయాలు తగులటంవంటి ఉపద్రవాలు సంభవించగల సూచనలువున్నవి. వృత్తిలో అనుకూలత తక్కువ. 11, 12 తేదీలలో భాగ్యలాభం, త్రిప్పట.

కర్కాటకం

మాటవిలువతో పెద్ద వ్యవహారాలు సాధించుకొనగలుగుతారు. అధికారులు అనుకూలతయెక్కువ. గృహంలో శుభ, పుణ్యకార్యాలు నెరవేరుతవి. వృత్తి, వ్యాపారాల సంబంధంలో దూరపు ప్రయాణాలు చేయటం, తద్వారా కొంత లాభం, వృద్ధి పొందటం జరుగుతుంది. కుటుంబంలోని మీ ముఖ్యులకు శ్రేష్ఠమైన కాలం వుంటుంది. నాణ్యతతో శుభకార్యాలు నెరవేరుతవి. 10, 11, 12 తేదీలలో చోరభయం, అపస్మారవస్థం.

సింహం

ఈవారం ధనదాయంలో పెద్ద పెరుగుదలకనబడుతుంది. పెద్దహోదాలో వుండేవ్యక్తులు సహాయం సంపాదిస్తారు. డబ్బులిచ్చు ఎక్కువ. శుభకార్యాల నిమిత్తంగా దూరపు ప్రయాణాలుచేసి డబ్బు ఖర్చుపెడతారు. మాటదర్పం యెక్కువ. మీమాటవల్లవల్ల మీరు గొప్పవ్యవహారాలలో విజయం సాధించగలుగుతారు. వారాంతంలో పిల్లల క్షేమారోగ్యాలను గురించి కొంత చికాకు ఏర్పడుతుంది. (శ్రీ విష్ణుస్తోత్ర పారాయణ క్షేమకరం. వృత్తిలో పెంపుదల వస్తూంది. 9, 10 తేదీలలో ప్రయాణాలు శ్రమ, నిందులు.

కన్య

అధికారం, హోదా పెరుగుతవి. మీ వృత్తి, ఉద్యోగాలలో మీకు పెద్దవ్యక్తుల సహాయంవల్ల, మీరుచేసే పోరాటాల్లో, తప్పులు మిమ్ములను చిక్కులలోకి లాగకుండా తేలిపోతవి. సంసారంలో అశాంతి యెక్కువ. ఎంత ఆదాయం వచ్చినా చాలదు. బంధువులు విరోధిస్తారు. మీకు అనారోగ్యం చేస్తూవుంటుంది. కోర్టువ్యవహారాలలో గెలుస్తారు. శుభకార్య సందర్భంలో ఎక్కువ నలగడం పడతారు. 6, 7, తేదీలలో ధనదాయం, నిందులు, పుణ్యకార్యాలు.

తుల

ఈవారం ధనవ్యయం ఎక్కువ. శరీర అసౌఖ్యంఎక్కువ. వారంప్రారంభంనుంచి ప్రయాణాలు, అనారోగ్యం, చికాకులు కలిగిస్తవి. మాటపలుకుబడితో వ్యవహారసంబంధంలో గౌరవమర్యాదలు పెంపుచేసుకొనగలుగుతారు. కుటుంబంలో పుణ్యకార్యాలు నెరవేరుతవి. ఈవారం అంతా పట్టుదలకోసం, పెద్ద ఖర్చులు శ్రమ భరిస్తారు. పదిమందిలో మంచిపేరు పొందగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో పైకి కనబడినంత పెంపుదల లోపల కనబడదు. వారం చివరలోజులలో అకారణవివాదాలు రాగల అవకాశం వుంది. 8, 9, 10 తేదీలలో కీర్తి, ధనదాయం, ధర్మకార్యాలు.

వృశ్చికం

అన్నివిధాలా విజయవంతమైన కాలం పదిమందిలో ఉన్నతగౌరవమర్యాదలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో యీవారం అభివృద్ధి అక్కడాలు కనబడుతవి. బంధువుల శుభ, సంతోష కార్యాలను గురించి దూరపుప్రయాణాలు చేస్తారు. స్త్రీరాస్తి అభివృద్ధి అవుతుంది. వ్యవహారంగంలో తృప్తి, మనశ్శాంతి యిచ్చేమార్పులు వస్తవి. పుణ్యయాత్రలు నెరవేరుతవి. మొత్తం మీద సర్వవిధాలా విజయవంతమైనవారం. 7, 8 తేదీలలో ప్రయాణాలు, పుణ్యకార్యాలు.

ధనుస్సు

ఈవారం చాలా ప్రోత్సాహకరమైనకాలం. మీరు అనుకొన్న అలోచనలు చిన్నవయినా, పెద్దవయినా, అవి కార్యరూపం పొందుతవి. కుటుంబ శుభకార్యాలవిషయంలో అనుకూలత కలుగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు సంపాదించుకొనగలుగుతారు. పదిమందిమీద మీ పలుకుబడిని నిలుపుకొని సహాయంచేసి, మంచిపేరు సంపాదించుకొనగలుగుతారు. ఈవారం బంధుమిత్రుల రాకపోకల సంబంధమయిన శ్రమ, ఖర్చులు పెరుగుతవి. వృత్తిలో గౌరవాభివృద్ధి వస్తుంది. 11, 12 తేదీలలో వ్యవహారపరిష్కారం, ధనదాయం, ఆకాలభోజనం, నిద్రలు.

మకరం

ఈవారం మీరు కొన్ని విషయాలలో చాల జాగ్రత్తగాను, నిబ్బరంగాను వుండాలి. మీచేత పనిచేయించుకొని మీవల్ల సహాయం పొందిన వారు మిమ్ములను మెల్లగా జారవిడవటానికి ప్రయత్నిస్తారు. ఈ సందర్భంలో మీరు శాంతంతో ఉండాలి. స్త్రీరాస్తి సంపాదించుకొనగలుగుతారు. శుభకార్యాలు కలసివస్తవి. దూరపు ప్రయాణాలు విజయవంతంగా సాగుతవి. కోర్టువ్యవహారాలు ఒక నిర్ణయానికి రాక మొండిగా నిలిచిపోతవి. అయినా, చిక్కులు రావు. 11, 12 తేదీలలో శ్రమలో ప్రయాణాలు, ఆనారోగ్యం పెద్ద ఖర్చులు.

కుంభం

తొందరపాటువల్ల అశాంతితప్పి, ఫలితం ఏమీ వుండనవసేవిషయం గత కొన్నినెలల అనుభవంవల్ల యిప్పుడు తెలుస్తుంది. మీ నిబ్బరం, సమానం, మీకు రక్షగావుండి, గౌరవ, ధనాలను పెంపుచేస్తవి. శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో దేహసౌఖ్యం యెక్కువ. శుభకార్యాలు అందివచ్చినట్లే కనబడుతవి కాని సుఖంగా ఒక రూపానికి తేలవు. ఏరోపారకార్యాలు మీవల్ల నెరవేరుతవి. కోర్టువ్యవహారాలు అనుకూలం అవుతవి. వృత్తిలో గౌరవ మర్యాదలు ఎక్కువ అవుతవి. 11, 12 తేదీలలో విజయవార్తలు, డబ్బుతాడిపెద్దఖర్చులు, ప్రయాణాలు.

మీనం

ఈవారం యింకా యెంతో విజయవంతంగ వుంటుంది. ప్రస్తుతం వ్యవహారాల సందర్భాలు మీరు అనుకొన్నమాదిరిగా, అనుకూల పరిష్కారానికి రాకపోవుట కొద్దివారాల తరువాత కుటుంబంలో మీరు అనిస్తూ ఉన్న అనుకూలత కనబడుతుంది. జీవితం కీర్తివంతంగా ప్రకాశించటానికి అనుకూలమైన మార్పులు వస్తవి. డబ్బు విషయంలో స్త్రీమితం ఏర్పడుతుంది. వృత్తిలో శ్రమ, గౌరవం పెరుగుతవి. కత్తులు, కటారులు మొదలగు పనిముట్లవల్ల గాయాలు తగలకుండా జాగ్రత్తగా వుండాలి. పిల్లల మూలంగా సంతోషం పొందగలుగుతారు. 9, 10 తేదీలలో పుణ్యప్రయాణాలు, ధనదాయం, సంఘంలో గౌరవ వృద్ధి.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147—11 డి, బాలాజీనగర్, మద్రాసు, 14.

రెవిన్యూబోర్డు - పుట్టు పూర్వోత్తరాలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

సంయుక్త మద్రాసు ప్రభుత్వం శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను 1950 లో భూసంస్కరణల కమిటీని నియమించింది. వారు భూసంస్కరణలకు సంబంధించిన సూచనలు చేస్తూ రెవిన్యూ పాలనా విధానాన్ని కూడా సమీక్షించగానే సత్రించారు. వీరు రెవిన్యూబోర్డును ప్రత్యామ్నాయం ప్రాంతీయ కమీషనరులు కాజాలరనీ, వారు అధిక వ్యయ కారణం అనిచెప్పారు. రెవిన్యూశాఖకుకూడా ఇతర శాఖల కున్న రీతి రాష్ట్రాధికారులుండడం అవసరం అని, వారికలిసి ఆలోచించుకోడానికి బోర్డుగా పుంటే మాత్రం ఇబ్బంది యేమీ వుండనవని, అయితే బోర్డువల్ల ఆలస్యం ఎక్కువవుతున్న విషయం అంగీకరించుతున్నామని, అయితే ఈఆలస్యానికి కారణంబోర్డు ఉనికికారణంఅనటానికన్నా బోర్డుమొదటినుండి ప్రతి కాగితం పరిశీలనచేసి దాని పుట్టు పూర్వోత్తరా లన్నీ కూలంకషంగా చర్చిస్తూ దీర్ఘంగా వ్రాసిన వివరాలు, 'సెక్రటేరియట్'లోని రెవిన్యూశాఖలో పరిశ మొదటినుండి తుదివరకు రెండవమారు పరిశీలన చేయడం జరుగుతున్నదని దీనివల్ల ఎంతోకాలం, ధనం, వ్యయం కావడము, అనవసరపని ఆలస్యం కావడం జరుగుతున్నదని అందుచే బోర్డు వేసినపనినే గవర్నమెంటు సెక్రటేరియట్‌గా నిర్వహించితే, ఇది సెక్రటేరియట్ కాగితం కావడం జరుగుతుందని, అందువల్ల కాలం, శ్రమ, ధనం, వ్రాసిన సమాచారం అంతా కలిసివస్తుందని, ప్రభుత్వ నిర్వహణ సక్రమమవుతుందని కాని సుఖంగా ఒక రూపానికి తేలవు. ఏరోపారకార్యాలు మీవల్ల నెరవేరుతవి. కోర్టువ్యవహారాలు అనుకూలం అవుతవి. వృత్తిలో గౌరవ మర్యాదలు ఎక్కువ అవుతవి. 11, 12 తేదీలలో విజయవార్తలు, డబ్బుతాడిపెద్దఖర్చులు, ప్రయాణాలు.

మీనం

ఈవారం యింకా యెంతో విజయవంతంగ వుంటుంది. ప్రస్తుతం వ్యవహారాల సందర్భాలు మీరు అనుకొన్నమాదిరిగా, అనుకూల పరిష్కారానికి రాకపోవుట కొద్దివారాల తరువాత కుటుంబంలో మీరు అనిస్తూ ఉన్న అనుకూలత కనబడుతుంది. జీవితం కీర్తివంతంగా ప్రకాశించటానికి అనుకూలమైన మార్పులు వస్తవి. డబ్బు విషయంలో స్త్రీమితం ఏర్పడుతుంది. వృత్తిలో శ్రమ, గౌరవం పెరుగుతవి. కత్తులు, కటారులు మొదలగు పనిముట్లవల్ల గాయాలు తగలకుండా జాగ్రత్తగా వుండాలి. పిల్లల మూలంగా సంతోషం పొందగలుగుతారు. 9, 10 తేదీలలో పుణ్యప్రయాణాలు, ధనదాయం, సంఘంలో గౌరవ వృద్ధి.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147—11 డి, బాలాజీనగర్, మద్రాసు, 14.

సాహిత్య సమీక్ష

(శీ వ పేజీ తరువాయి)

వస్తున్నవి. అయితే, ఈమార్పు కవులనుగాని, కథకులను గాని అంతగా కదిపినట్లు తోచదు. కవులూ, కథకులూ రచనచేస్తూనే ఉన్నారు. పూర్వకంటె హెచ్చుమంది కవ్వరచనలు చేస్తున్నారు. పద్యరచనలకంటె గద్యరచనలే ఈ సంఖ్యాధిక్యము, ఈ వస్తూధిక్యము కనిపిస్తున్నవి. ఇదివరకు వివిధభాషలకు, విభిన్న ప్రాంతాలకు మధ్య కట్టిన అడ్డుగోడలు పడిపోయినవి, సరిహద్దులు చెరగిపోతున్నవి. క్రొత్త ద్వారాలు తెరచుకొంటున్నవి. మునుపటికంటె స్వేచ్ఛగా, ధారాళంగా సాహిత్యప్రవంతి ప్రవహించి క్రొత్తపుంతలు త్రొక్కి, క్రొత్త ప్రాంతాలలో రససేవనం చేస్తున్నది. అలాగే తెనుగు సాహిత్య ప్రవరితిలో ఇతర భాషే వాహినులు వచ్చి కలుస్తున్నవి. గద్య కావ్య జగత్తులో ఈ "యాదాన ప్రదాన" కార్యం విరివిగా సాగుచున్నది. అందుకే ఇద్దరు తెనుగుకథకులకు అఖిలభారత భాషలలో, అంతర్జాతీయ భాషా కథలలో ఉత్తమ స్థానాలు లభించాయి. తెనుగు కథలు వివిధ భారతీయ భాషలలోనికి పరివర్తన పొందుచున్నవి. నేటి రచయితకు, ఇదివరకు ఎన్నడు లేని అవకాశాలు ఎన్నో పరత్వతంగా ఎదురై అప్యాయిస్తున్నవి. ఆత్మసంతృప్తితో పాటు బాధ్యతయూ, అఖండ కీర్తి ప్రతిష్ఠలూ అందుబాటులో నున్నవి. అయితే తెనుగురచయిత పీటిని సద్వినియోగం చేసుకుంటున్నాడా? లేదు. పద్య గద్య రచనలలో వస్తుమాన రచయిత క్రొత్త భావాలను, క్రొత్త అభిప్రాయాలను సీసాలలో అందిస్తున్నాడు. తన మట్టూ వ్యాపించి యున్న ప్రపంచాన్ని చూడక ఎవరో చెప్పిన భావాలను ఏదో పుస్తకంలో చూచి అది తన స్వంత మాటలలో తెలిసిగా చెప్పాలని చూస్తున్నాడు. ఇది ఆశ్చర్యకాలం నిలవదు; గిల్టు తక్కువపోయింది. విమర్శ యనగా వక్తి గతంగా తమద్వేషాభిమానాలు ప్రకటించుకొనే వాహనాలతగాని పరిణమించింది కాని, సాహిత్యంలో మంచి చెడ్డల విలువలు కట్టి, వాస్తవమును బయట పెట్టే రచనరీతిగా రూపొందలేదు. కవులలో, షష్టిపూర్తి చేసుకొన్నవారి దృక్పథాలు వేరు. వారికి వారికి ఎన్నో అగాధాలు, ఎన్నో కలతలు, ఎన్నో పగలు. వారిలో ఎన్నో మాటాలు ఎన్నో మటాలు. ఒక్కొక్క మటానికి ఒక పీఠాధిపతి. ఆ పీఠానికి కొందరు శిష్యులు. వారికి ఒక శిష్యపరంపర ఈ మటాధిపతులూ శిష్యసమేతులూ చేసేపని ఆత్మస్తుతి, పరనిందే. దానికి ఎత్రతులు ప్రపంగనేదికలు, సన్మానసభలు, కృతి సమర్పణోత్సవములు, అవధానాలు. సాహిత్య సేవ యెలాగున్నా ఈ పై యీడంబరాలు పెరిగి సాహిత్యరంగం ఒక యుద్ధరంగముగా మారిపోయింది. ఒక్కొక్కసారి యీ మటాధిపతులు ఆగ్రహోన్మత్తులయి తెనుగుసాహిత్యంలో ప్రవేశించి పూర్వకవులనైన ప్రపంచిస్తూ వుంటవి. భారతములోని బ్రాహ్మణబాలకుడి లాగ అప్పుడప్పుడు కన్ను శిక్షచేస్తూ ఉంటారు. అందుకే కవిత ఒక తపస్సు, అందులో కృతకృత్యులై సిద్ధి పొందినవారే మంచి రచయితలు కాగలరు. అలాగ తెలుగులో మంచిరచనలు సాధించినవారిని వ్రేళ్లమీద మాత్రం లెక్కించవచ్చు

రచయితకు కావలసిన తపస్సుకు ముందు సాధన కూడ అవసరం. ఈ సాధనకు భాష, అనుభవము, అనుచింతన వంటి పనిముట్లు ఉన్నవి. నేడు పత్రికలలోనూ, పుస్తకాలలోనూ కనిపించే రంగు రంగుల రచయితలలో ఎక్కువ మందికి భాషాస్వరూపము తెలియదు. సరియైన పలుకుబడి, మాటల పొందికలు, శబ్ద సంస్కారము అలవడినట్లు లేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు వ్రాస్తున్నారు. దీనికి ప్రమాణాలు లేవు. అందుచేత ఈ పుస్కరకాలంలోనూ భాషల సాంకర్యముతోపాటు, సంస్కారహీనత పెరిగి తెనుగువ్యవహారికము కట్టలు తెగి ఒక మురికి కాలువ లాగ ముంచివేస్తున్నది. దీనిని శుద్ధిచేయడం అసంభవం. దీనిని మురికి కూపంలోనికి పోనిచ్చి, నిర్మలమైన భాషాభిహిని ఈ ప్రవంతిలో ప్రవేశించేటట్టు చెయ్యాలి. ఈ వరదనీరులోనికి మంచినిసర్ల అనే "ఇరుబు గింజలు" వేస్తే వాలిన్యం దిగజారి చేటతెనుగు పైకి తేలవచ్చును. ఆ తెనుగు చేట నిర్మలమై అందరికీ ఆస్వాదనీయం కావచ్చును.

గద్యలో కథలు, నవలలు, నాటకములు ఆనేకం వస్తున్నవి. వీనిలో వివిధ భాషల నుండి అనువాదాలు, అనుకరణలు హెచ్చుగా వున్నవి. తెనుగు తనము రూపించే రచనలు అరుదుగానే వున్నవి. వానిలో ఉన్నత ప్రమాణాలను చూపే ఉత్తమ రచనలు అత్యల్పసంఖ్యలో నున్నవి. వీనికి తగిన విలువలు కట్టే షరాబులు రావాలి. "సాహిత్య విపణి" గీటురాయి తీసికొని విలువలుకట్టే షరాబులు, విమర్శకులు, ఈ పుస్కర కాలంలోనూ తెనుగుసాహిత్యంలో వీరిసంఖ్య మరీ తక్కువపోయింది. విమర్శ యనగా వక్తిగతంగా తమద్వేషాభిమానాలు ప్రకటించుకొనే వాహనాలుగా మారిపోయింది. ఇతరులకు పొగడ్తలు కావలసినప్పుడు పొగడ్తలు, తెగడ్తలు కావలసినప్పుడు తెగడ్తలు ఇదీ నేటి విమర్శ. అలాంటి మంచి విమర్శలు ఈ పుస్కర కాలంలో ఎక్కువ రాలేవు. అవి ఎంత అధికంగా వస్తే అంత చక్కని మార్గంలో మన సాహిత్యం అభివృద్ధి అవ్వడానికి సాధకాళవున్నవి.

తెనుగు సాహిత్యం ఈ పన్నెండేళ్లలోనూ సాధించిన పురోగతికి నిస్సందేహంగా పరిశీలనే లేదు. మరి ఏ భాషాసాహిత్యంలోనూ రాని పరిశోధన (గ్రంథాలు తెనుగు భాషలో వచ్చాయి. విజ్ఞాన సర్వస్వములూ, నిఘంటువులూ, శాస్త్ర గ్రంథములూ ఎక్కువగానే వున్నవి. ఇన్నిన్ని సాహిత్యానికి దోహదం ఇచ్చే ప్రక్రియలు మాత్రమే అసలు సాహిత్యమే ఉత్తమ కల్పనా విధులలో ఉన్నతశ్రేణి నందుకొని తెనుగు జాతినీ, తెనుగు సంస్కృతినీ, తెనుగు ఆశయాలనూ ప్రతిఫలించే నిర్మల దర్పణంలాగ పనిచేయాలి. అలాగ చేయడంలో తెనుగు దురభిమానం మరింత ప్రకోపించనీక, పూర్వాంధ్ర వైభవమునుగూర్చి, వర్తమాన వైశిష్ట్యమును గూర్చి ప్రశంసా పరంపరలతో ముంచివెత్తినా ప్రయోజనం లేదు. తెనుగు జాతియత అనే పేరుతో పరిత్రను తారుమారు చేసి, తమకు గల జాతి మతాభిమానాలను ఉగ్గడించి జేసి, నవలలుగా కథలుగా వ్రాసినపా రున్నారు. అవి వృథా ప్రయత్నమే. తెనుగు జీవితమును, సంస్కృతిని భూత భవిష్యత్ వర్తమాన కాలాలలో సరిగా అర్థంచేసుకొని ఇతరులకు దానిని పరిచయం చేయాలి. దానిలో వాస్తవికత, చిత్తశుద్ధి, నత్యనిరతి రచయిత చెడనీయకూడదు. 'గంగగోవు పాలు' లాగ చిత్తశుద్ధితో చెప్పినది కొంచెమైనా శ్రేష్ఠమైనదే. ఆ చిత్తశుద్ధి మన తెనుగు రచనలలో చాల కొరవడిందేమో!

ఈ పన్నెండేళ్ల తెనుగు సాహిత్యము ప్రజాస్వామికత చిక్కుంచు కొని ఎక్కువమంది రచయితలను పరిచయం చేసింది. ఎక్కువ రచయితలను ఉత్పత్తి చేసింది. ఎక్కువ చదువరులను ఆకర్షించింది. పరిధిలో, విస్తీర్ణములో సాధించిన విశేషత విలువలో, నిలువలో సాధించ వలసి యున్నది. ఈ విలువ సాధించడానికి ప్రమాణాలు స్థాపించవలసియున్నది. ఇవి జన సామాన్యానికి అలవడవడానికి నిర్విఘ్నమనుకూలయిన నిర్మలాశయాలు గల నిశితవిమర్శకులు జన్మించాలి. ఈ పుస్కరములోని తెనుగుసాహిత్యం ఏది సాధించినా, ఏది సాధించకపోయినా ఆ విమర్శకుల ఆవశ్యకతను అతిశయంచేసినట్లు గుర్తించి తీరాలి.

రచన:
శ్రీ వావిలాల
గోపాలకృష్ణయ్య

సెక్రటేరియట్‌లో కార్యదర్శిగావుంటే మరి ఆశాఖకు కార్యదర్శి కాకుండా బయట ఒక ఉన్నతోద్యోగి లేకుండా పోతాడే అనే సమస్యకు తావేదీసింది. అయితే ఆ సమస్యకు జవాబుగా రెవిన్యూశాఖకు అన్నే ఇబ్బందిలేదని అందుచే రెవిన్యూ బోర్డు సభ్యులను—రెవిన్యూ శాఖకు రాష్ట్రాధికారులుగా ఉన్నవారిని—ప్రభుత్వకార్యదర్శులుగా చేస్తే బాగున పిదిలిపోతుందని తేల్చివేశారు. (పుట 91). దీనితో రాష్ట్రశాఖలకు ఉన్నతోద్యోగిని ప్రభుత్వ శాఖలలో కార్యదర్శిగా చేయవలసిందని ఈ నాటి రెవిన్యూబోర్డువల్ల సంభవిస్తున్న ఇబ్బందులు తీరిపోతవన్నారు. ఈ సూచన చాలా బాగావుంది.

దీనితో రాష్ట్రాధికారులు వేరే పుండనవసరం లేకుండానే ప్రభుత్వ కార్యదర్శి రెండూ ఒకరు ఏ చెట్టుమీద కాకో నేలదుతుంది. ఇంతలో ఏ యిల్లాలో, ఏ ధర్మప్రభువుడువంటివాడో వీరికి బుద్ధి చెప్తారు. అయినా ఈ పీఠాధిపతులకి వివేకం రాదు. ఏవేవో వితండవాదాలు బయలుదేరదీస్తారు. ఫలానా కవిలో కవిత్వంలేదని, ఫలానా పూర్వ కవి రచన పేలవంగా వుందని, ఫలానా భక్తకవి ప్రయోగాలు లక్ష్యనవిరుద్ధాలని, ఈ రంగస్థలంలోనికి ఏ పావురా ఎరుగని మంత్రులను, రాజకీయనాయకులను దించి వారిచేతకూడ వేషధారణచేయిస్తూ ఉంటారు. రాను రాను సాహిత్యసమావేశాలు, సభలు హాస్యాస్పదంగా తయారయ్యాయి. వీధివంగడాలు కురుక్షేత్రాలు గానూ, ధర్మక్షేత్రాలుగానూ పరిణమిల్లుచున్నవి. సాహిత్యవీథులలో పరుషవాక్యాలతో పరిహసించే ఆకతాయితనము, అల్లరి మిన్నుముట్టుతోంది. దీనికి ప్రోత్సాహమిచ్చే ముఖ్యాధికారులు ఊరకుక్కలను ఉసికొల్పినట్టు రెచ్చగొట్టి ఈదృశ్యాన్ని చూచి ఆనందిస్తూ ఉన్నారు. ఈ దోరణి విమర్శలు తెనుగు సాహిత్యానికిగాని, సాహిత్యకర్తలకుగాని ఆరోగ్యకరము కాదు.

ఆధునిక యుగములో సాహిత్య సౌందర్యము ఆస్వాదించడానికి మన ప్రాచీన శాస్త్ర పరంపరగా వచ్చిన అలంకార శాస్త్రము, దానివలన కలిగిన సంప్రదాయాలు కొంత పనికిరావు. ఆంధ్ర భాషవల్ల యూరపులోనూ, అమెరికాలోనూ బయలుదేరిన అనేకఉద్యమాల ప్రభావంతో రూపొందిన ఉత్తమ సాంప్రదాయాలూ పనిచేస్తూ ఉన్నవి. నేటి సాహిత్యానికి విలువలు కట్టేటప్పుడు కేవలము భారతీయ పద్ధతిని బట్టేకాని, కేవలము పాశ్చాత్య పద్ధతిని బట్టే కాని పరిశీలించి నిగ్గు తేల్చడం కష్టం. రచన దోరణిని బట్టి విలువ కట్టవలసిన ప్రమాణాలు నిర్ణయించుకోవాలి. రచయిత హృదయం గ్రహించి అతని మనోభావాలు అర్థం చేసుకొని అది పాఠకులకు పరిచయం చేసే దృక్పథాలే విమర్శ సాగాలి. అలాంటి మంచి విమర్శలు ఈ పుష్కర కాలంలో ఎక్కువ రాలేవు. అవి ఎంత అధికంగా వస్తే అంత చక్కని మార్గంలో మన సాహిత్యం అభివృద్ధి అవ్వడానికి సాధకాళవున్నవి.

తెనుగు సాహిత్యం ఈ పన్నెండేళ్లలోనూ సాధించిన పురోగతికి నిస్సందేహంగా పరిశీలనే లేదు. మరి ఏ భాషాసాహిత్యంలోనూ రాని పరిశోధన (గంథాలు తెనుగు భాషలో వచ్చాయి. విజ్ఞాన సర్వస్వములూ, నిఘంటువులూ, శాస్త్రగ్రంథములూ ఎక్కువగానే వున్నవి. ఇన్నిన్ని సాహిత్యానికి దోహదం ఇచ్చే ప్రక్రియలు మాత్రమే అసలు సాహిత్యమే ఉత్తమ కల్పనా విధులలో ఉన్నతశ్రేణి నందుకొని తెనుగు జాతినీ, తెనుగు సంస్కృతినీ, తెనుగు ఆశయాలనూ ప్రతిఫలించే నిర్మల దర్పణంలాగ పనిచేయాలి. అలాగ చేయడంలో తెనుగు దురభిమానం మరింత ప్రకోపించనీక, పూర్వాంధ్ర వైభవమునుగూర్చి, వర్తమాన వైశిష్ట్యమును గూర్చి ప్రశంసా పరంపరలతో ముంచివెత్తినా ప్రయోజనం లేదు. తెనుగు జాతియత అనే పేరుతో పరిత్రను తారుమారు చేసి, తమకు గల జాతి మతాభిమానాలను ఉగ్గడించి జేసి, నవలలుగా కథలుగా వ్రాసినపా రున్నారు. అవి వృథా ప్రయత్నమే. తెనుగు జీవితమును, సంస్కృతిని భూత భవిష్యత్ వర్తమాన కాలాలలో సరిగా అర్థంచేసుకొని ఇతరులకు దానిని పరిచయం చేయాలి. దానిలో వాస్తవికత, చిత్తశుద్ధి, నత్యనిరతి రచయిత చెడనీయకూడదు. 'గంగగోవు పాలు' లాగ చిత్తశుద్ధితో చెప్పినది కొంచెమైనా శ్రేష్ఠమైనదే. ఆ చిత్తశుద్ధి మన తెనుగు రచనలలో చాల కొరవడిందేమో!

ఈ పన్నెండేళ్ల తెనుగు సాహిత్యము ప్రజాస్వామికత చిక్కుంచు కొని ఎక్కువమంది రచయితలను పరిచయం చేసింది. ఎక్కువ రచయితలను ఉత్పత్తి చేసింది. ఎక్కువ చదువరులను ఆకర్షించింది. పరిధిలో, విస్తీర్ణములో సాధించిన విశేషత విలువలో, నిలువలో సాధించవలసి యున్నది. ఈ విలువ సాధించడానికి ప్రమాణాలు స్థాపించవలసియున్నది. ఇవి జన సామాన్యానికి అలవడవడానికి నిర్విఘ్నమనుకూలయిన నిర్మలాశయాలు గల నిశితవిమర్శకులు జన్మించాలి. ఈ పుష్కరములోని తెనుగుసాహిత్యం ఏది సాధించినా, ఏది సాధించకపోయినా ఆ విమర్శకుల ఆవశ్యకతను అతిశయంచేసినట్లు గుర్తించి తీరాలి.

ఉన్నందువలనేమి సీనియారిటీ లభించినందున నేమి ఐ. ఎ. యస్. లభించిన వారిని పరిపాలనాధికారులనూ నియమించడం పరిపాటి అయింది. అందువలన ఈ వాదం ఇప్పుడు నిర్వీర్యమైంది. అంతేకాదు. శ్రీ సంజీవ్‌రెడ్డిగారి రిపోర్టులో ప్రభుత్వ కార్యదర్శులు, శాఖాధ్యక్షులతోద్యోగులుగా ఉండేవారి సమూల మార్పులు చేయడం అనేది ఈ ప్రభుత్వం (కేరళ) అమలు జరుపుతుండడమే దానికి యథాతథంగా అంగీకరించలేమన్నా, అవసరమన్నా, ఉపయోగాన్ని రుజువుచేస్తుంది అన్నారు. (పుట 85 భాగం 1).

ఇదేమి కొత్తపద్ధతికాదు. ఇంగ్లాండులో ఆ యా శాఖల శాశ్వత ముఖ్య కార్యదర్శులే (పర్మెనెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీస్) ఆ యా శాఖాధికారులుగా వున్నారు. అది యూనిటరీ ప్రభుత్వం అయినా మన రాష్ట్రాలు అంతకన్న పెద్దవికావు. అంతకన్న పెద్ద అధిక సంఖ్యాక సమస్యలు వున్నవి అవసరాలం. ఈ కార్యదర్శులు స్థానికంగా సర్వవేక్షణ చేయటానికి ఒక రిద్దరు ఇన్‌స్పెక్టరులనుసూచన త్వేజరులు తమక్రింద వుంచుకుంటారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రభుత్వ కార్యదర్శియే శాఖాధ్యక్షుడుగా ఉండేవారి నట్టుంటుంది . . . విచిత్రమేమిటంటే — ఆ సమయంలోనే — ఆతనికే అదే ఆలోచన పుట్టుకు రావడం! . . . ఆ నిర్ణయంతో — ఆ తండ్రీ కుమార్తెలు, ఐస్పిస్టాండువేపుకు నడక సాగించారు . . . కొంతదూరం నడిచారు . . .

శబ్దం చేసుకుంటూ — వాళ్ల వెన్నంటివచ్చినట్టు అనిపించిన, ఆటో—రిక్షా నుండి "సార్.." అన్న పిలుపువిని, మోహనరావు ఆగాడు, ఆవేపు తిరిగి చూశాడు . . .

ఆటో—బలరాం, బండిని ఆపి, దిగివచ్చాడు: "రండి, సార్!. .. త్వరగా వెళ్లవ్వు— ఇంటికి!" అని అహ్వానించాడు. ఉన్న కాస్త పరిచయంకొద్దీ, గౌరవలోపంలేని బలవంతంతో అహ్వానించాడు బలరాం.

మోహనరావు కొన్ని క్షణాలపాటు ఆలోచించాడు బస్సు ప్రయాణంలో ఎన్నో యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తాయి . . . పైగా బట్టల పాత్రెల్సు రెండూ, రెండువున్నకాలా... మోతా బరీగావుంది . . . ఇన్ని ఇబ్బందులు పడకుండానూ, బస్సుప్రయాణంకంటె త్వరగానూ, ఆటోలో అయితే — ఇల్లు చేరుకోవచ్చు . . .

మోహనరావు ఆలోచనలు ముగియక మునుపే బలరాం ఆటోని 'స్టార్ట్' చేశాడు. "కూర్చోండి, సార్!— నిమిషాల్లో నిమ్మల్ని ఇల్లు చేరుస్తాను!" అన్నాడు నవ్వుతూ. . .

బలరాం బలవంతపు అహ్వానంతో— మన్మాన మిళితమైన తృప్తి కనిపించింది మోహనరావుకు. కళ్లద్దాల వెనుక ఆ అనందాన్ని కనబరుచుకున్నాడు . . . పీడన, ఉసుకు కూర్చోమనిచెప్పి, తనూ కూర్చున్నాడు . . .

బండి గంభీరంగా కదిలింది. . .

* * *

ఇంటిముందు ఆటో—రిక్షా ఆగిన చప్పుడు విని, వీధిగుమ్మం దగ్గిరికి వచ్చి నిల్చుంది రాధా! బండిదిగి వచ్చిన కువూర్తెనూ, భర్తనీ — చిరు నవ్వుతో చిలికింది, ఆహ్వానించింది. మోహనరావు గుమ్మందగ్గరకు వచ్చేసరికి, "ఏమండీ! నేను చెప్పినది, మర్చిపోకుండా తీసుకొచ్చావా?" అని ప్రశ్నించ

ఆటో - బలరాం

(4వ పేజీ తరువాయి)

ఇంతవరకూ బలరాం బావని గురించి తనెప్పుడూ తలవనైనా లేదు. కాని అతన్ని చూసిన తర్వాత....

"రాధా" అనే పిలుపునిని రాధ వ్యస్పావస్థనుండి తెప్పరిల్లుకున్నట్లు చలించింది. తనచెంతను భర్త వుండటం గుర్తించింది...

"ఏమిటి రాధా? ఎందు కేడుస్తున్నావ్?" అని ప్రశ్నించాడు, మోహనరావు.

రాధ కళ్ళచెమ్మను తుడుచుకుంటూ, "అబ్బే! ఏంలేదు. సాతజ్ఞాపకాలు !" అని తడబడుతూ సమాధానం మిచ్చింది.

"పుట్టింటిని గురించేనా?"

'ఆ....వు....ను....'

"బాగుంది... కొత్త పెళ్ళికూతురిలాగా..." అన్న భర్త చిరిపిమాటకి రాధ నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

* * *

లోపలికి అడుగుపెట్టగానే సృష్టికర్తలాగా ప్రత్యక్షమయిన సబ్‌ఇన్‌స్పెక్టర్‌కి నమస్కారం చేశాడు, మోహనరావు. ఆతనిముఖంలో విచారరేఖలూ ఇన్‌స్పెక్టరుముఖంలో గంభీరభావాలూ గోచరిస్తున్నాయి.

"కూర్చోండి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

మోహనరావు ఆయన కెదురు కుర్చీలో కూర్చున్నాడు.

"ఏమిటి విషయం సార్?" ఇన్‌స్పెక్టర్ ప్రశ్న!

"మా ఉష కనిపించటం లేదండి!"

"ఓ, మిస్సింగ్'కేసా? కాస్త ఆగండి" అని కలమూ, కాగితమూ అందుకున్నాడు ఇన్‌స్పెక్టర్. పిదప మళ్ళీ అన్నాడు: "ఇప్పుడు చెప్పండి! ఆ ఎవరు కనిపించలే దన్నారు?"

"మా, ఉష!"

"మీ ఉష అంటే?— ఆ భార్యా?"

"కాదండి! మా కుమార్తె!"

"ఓ, పసీ!—మరి ఎన్నేళ్ళుంటాయి?"

"అయిదేండ్లు!"

"ఎలా వుంటుంది?"

"వాళ్ళ అమ్మలాగే వుంటుంది."

"ఊఁ!— వాళ్ళమ్మ ఎలా వుంటుంది?"

"కాస్త వచ్చగా, బొద్దుగా వుంటుంది."

"మీ అమ్మాయి కనిపించటంలేదని మీరు ఎలా తెలుసుకున్నారో కాస్త వివరంగా చెప్తారా?"

"ఈరోజు నేను ఆఫీసునుండి యిల్లు చేరేసరికి ఏడుగంట లయింది. ఇంట్లో ఉష కనిపించకపోయేసరికి 'ఉషేది?' అని వాళ్ళమ్మను అడిగాను. 'అట్లాడుకుంటానికి ఎదురింటికి వెళ్ళిందని నా శ్రీమతి చెప్పింది. అయిదు నిముషాలతరువాత, ఎదురింటిగుమ్మందగ్గరకువెళ్ళి 'ఉషా' అని కేకేట్టి పిలిచాను. 'ఈరోజల్లా మాయింటికి రాలేదని అయింటి యిల్లాలు జవాబిచ్చింది. నా గుండెలో రాయిపడ్డట్టయింది. లోపలికి వెళ్ళి విచారించాను. ఆతర్వాత ఇరుగు పొరుగులను విచారించాను. కాని, యెవరూ మా ఉషను చూడలేదని చెప్పారు. ఈవిషయం వాళ్ళాకు చెప్పాను. ఆమెకేమో తోచక యేడుస్తూ ఇంట్లో కూర్చుంది. పోలీసుపాయంకోరమని వలుగురూ చెబితే, ఇక్కడికి వచ్చాను."

"సరే.. దర్యాప్తుచేస్తాం... మీ అడ్రసు ఇచ్చివెళ్ళండి!! అని సిరంతైనా పశ్చాత్తాపం లేకుండాఇన్‌స్పెక్టర్‌అన్నప్పుడుమోహన్‌రావు పెధాలు చిరాలు వణకాలు. కాని యమభటుల్లాంటి అధికారులవద్ద అధికారంచేయటానికి ఎదిరించి మాట్లాడ్డానికి, సామాన్యమానవులకి అధికారం లేదుగాబోలు!

"మరోమాట!"అని ఇనస్పెక్టర్ హెచ్చరించి వప్పుడు ఆతురతగా ఆయనవేపు తిరిగినమోశాడు మోహనరావు. ఆయన మళ్ళా అన్నాడు: "మీ అమ్మాయిది పోటోపుంటే తీసుకువచ్చి ఇవ్వండి"

మళ్ళీ తన మతిమరుపుకు అంతరాత్మలో సిగ్గుపడ్డాడు. తెలుగు పండితుడు. జేబులోనుండి ఉషఫోటోని ఇనస్పెక్టరుచేతి కిచ్చాడు.

"వెరీగుడ్! మీఅడ్రసు ఇచ్చి వెళ్ళండి!" అన్నాడు పోలీసోద్యోగి. మోహనరావు తనఅడ్రసు రాసిఇచ్చి, తేలిపోయినట్లనిపించిన కాళ్ళను ఈడ్చుకుంటూ నడిచి, ఇల్లు చేరాడు.

గోదగడియారంలోని పెద్దముల్లు ఒక్కసారి ప్రదక్షణం చేసింది. అప్పుడు తొమ్మిదిగంటలు!

ఏభీసుండి సైకిల్‌బెల్లు శబ్దంవిని ఆతురతగా బయటికి వచ్చాడు మోహనరావు. రాధకూడా వచ్చింది. బయట ఒక పోలీసు నిల్చుని వున్నాడు.

"మోహనరావు మీరేనా?" పోలీసు అడిగాడు.

"అవును...నేనే !"

"సబ్ ఇన్‌స్పెక్టరుగారు మిమ్మల్ని తీసుకు రమ్మన్నారు..."

"మా....ఉష...ఆచూకీ ?"

"తెలిసింది...అందుకే !"

"అలాగా !" అన్న మోహనరావు ముఖం కళ కళ లాడింది, రాధ ముఖం వికసించింది. "రండి, పోదాం !" అంది ఆతురతగా భర్తకేసి.

పోలీసు సైకిలుతో ముందు సాగాడు. మరో రిక్షాలో రాధా, మోహనరావులు బయలుదేరి పోలీస్ స్టేషన్ చేరారు. ...

సబ్‌ఇన్‌స్పెక్టరు చెంత కూర్చున్న ఉష, తన తల్లిదండ్రులు రాకను గుర్తించింది. విడిపోయిన తల్లి బిడ్డా— ఆనందంతో కవుగిలించుకుని, కన్నీరు కార్చారు. ప్రపంచాన్నంతటినీ జయించినంత ఆనందం అనుభవించాడు మోహనరావు. తల్లి దండ్రులిద్దరూ బిడ్డమీద ముద్దుల వర్షం కురిపించారు. తల్లి ఒడిలో సుఖంగా వాలిపోయింది ఉష !—

"సార్ !....మెనీ మెనీ థాంక్స్, సార్ !"— చేతులు జోడించి నమస్కరించాడు మోహనరావు!

పోలీసు ఆఫీసరి సగర్వంగా, నవ్వుగా నవ్వాడు: "పరవాలేదులెండి ! మా బాధ్యతేదో నెరవేరుస్తున్నాంగాని !... ఇంతకీ జరిగిందేదో పూర్తిగా మీకు తెలిస్తే—మీరు నాకు 'థాంక్స్' చెప్పరనుకుంటాను..."

"అంటే ?—"మోహనరావు ప్రశ్నించాడు.

"మీ అమ్మాయిని కాపాడిన అతను, మా ఇలాకాకు సంబంధించిన వారు కాదు...లండి... చూడ్డురుగాని..."అంటూ లేచాడు ఇన్‌స్పెక్టరు. రాధా మోహనరావులు ఆయన వెంట నడిచారు.

మరో గదిలో నెత్తిగాయమూ, చేతి గాయాలతో—కుర్చీలో కూర్చుని కునుకుతీస్తున్న ఒక వ్యక్తిని వారికి చూపించాడు ఇన్‌స్పెక్టరు— "ఇతనే మీ అమ్మాయిని రక్షించింది. అందుకోసమే, తనిలా గాయపడవలసి వచ్చిందని గూడా రిపోర్టు ఇచ్చి వున్నాడు..."

మోహనరావూ, రాధా, ఆ వ్యక్తివేపు చూశారు...ఇద్దరికీ ఒక్కసారిగా ఆశ్చర్యం కలిగింది....

బలరాం !...ఆటో బలరాం !!—

భార్యాభర్తలిద్దరూ ఒకరి ముఖాలోకరు చూసుకున్నారు. పిదప ఇన్‌స్పెక్టరుకేసి చూశారు.

ఇన్‌స్పెక్టరు చెప్పాడు : "ఈ సాయంత్రం ఆరు గంటల వేళకి, మీ అమ్మాయిని తీసుకుని, ఎడమ్ ఒకయ—నవారీ రమ్మని ఇతని ఆటోని పిలిచాడట ! ఇంతస్థితిం మీ అమ్మాయిని ఇతను చూసివుండబట్టి, ఆ వ్యక్తి ఒకవేళ మీ బంధువై వుంటాడేమోనని అనుకున్నాడట ! కొంత దూరం బండి వెళ్ళేసరికి మీ అమ్మాయిని ఆతను కటివంగా బెదరగొట్టడం గమనించాడట ! అప్పటికి ఏవో సందేహం కలిగి, 'ఆ అమ్మాయి మీకేంఅవుతుం'దని ఆతన్ని ప్రశ్నించాడట ! అందుకతను 'ఏమయితే నీ కెందుకోయ్ !— దొంగిలించుకు పోతున్నట్టు అడుగుతున్నావ్ !' అని తనని బెదిరించేసరికి, సందేహం మరీ బలపడి, ఆటోని ఆపాడట ! పిదప—'ఎవరమ్మా ఈయన ?' అని మీ అమ్మాయిని ప్రశ్నించాడట !— మీ అమ్మాయి బెదురుగా ఎవరో నాకు తెలీదు !—ఏ వో బొమ్మలూ, అని కొనిస్తానని చెప్పి, నన్ను తీసుకుపోతున్నాడని చెప్పి, విరవటం మొదలెట్టిందట...ఇతనికి చిరాకెత్తి, ఆ వ్యక్తిని దిగమని చెప్పి 'పిల్లల్ని అపహరిస్తావట్రా, పీనుగా ?'—అని వాణుగు దెబ్బలు తగిలిచ్చాడట ! అంతలో ఆ వ్యక్తి, జేబులుండి చాకు తీసి ఇతన్ని పొడవబోయాడు...ఇద్దరూ కాసేపు దెబ్బలాడుకునేసరికి—ఇంతలో ఇద్దరు పోలీసులు ఆ చోటికి వచ్చి, విషయం కనుక్కుని, ఆ దొంగరించబోయిన దొరగార్ని స్టేషనుకు లాక్కు పోయారట !...."

అంతా విన్న మోహనరావు కళ్లు చెమ్మగిల్లాయి...రాధ కళ్లు నీళ్ళు కుమ్మరించాయి.

మాటల అలజడికి మేల్కొన్న ఆటో— బలరాం తన యెదుట మోహనరావును చూసి నమస్కరించాడు....

రాధ ముఖం ప్రక్కకు త్రిప్పుకుని కుమిలిపోయింది...

మోహనరావు ప్రతి నమస్కారం చేసి 'బలరాం ! నువ్వు చేసిన ఈ మేలును మా జన్మజన్మాలకీ మరిచిపోలేం !' అందుకుతగిన రీతిని ప్రత్యుపకారం గూడా చేయలేమనుకుంటాను. కాని, ఒక్కటిమాత్రం నిశ్చయం !—చేవుడు కృపవల్ల, మాకీసారి అబ్బాయి పుట్టితే, వాడికి తప్పక నీ పేరు పెట్టుకుంటాం ! అదే మాకు నీ స్మృతి చిహ్నం !" అన్నారు నిమ్మళ్ళముగా.

"మీ యిష్టం !—ఈ విధంగానైనా మీకు సహాయం చేయ గలిగినందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. మీ భార్య, పిల్లలతో మీరు హాయిగా సుఖంగా జీవించగలిగితే, దేవుడి మేలుని నే నెన్నటికీ మరువకుండా వుండగల్గు !" అన్నాడు బలరాం—నిశ్చింతగా !

ఆతని మాటలు విని, రుద్ధకంఠంతో కుమిలిపోతున్న, తన భార్యకేసి విచిత్రంగా, అర్థంగాని తనంతో చూశాడు మోహనరావు.

విషయం తెలిసిన తర్వాత, ఆటో— బలరాం ఆచూకీ కోసం ప్రయత్నించాడు మోహనరావు. కాని, అతను ఉనను రక్షించిన తర్వాత, తన ఆటోను ఎవరికో అమ్మేసి, మద్రాసునుండి ఎక్కడికో వెళ్లిపోయాడన్న విషయం మోహనరావుకు తెలిసింది !



భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ హైదరాబాదు విచ్చేసిన సందర్భంలో వైమానిక శాఖోద్యోగులు పరిచయం చేయబడుతున్న దృశ్యం.

విజయవాడ, భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం గుడ్సు షెడ్డులు

విస్తరణ ప్రతిపాదనలు మంజూరు చేయటం జరిగిందని రైల్వేల డిప్యూటీ మంత్రి వెల్లడి

విజయవాడ, సెప్టెంబర్ 4—

విజయవాడ, భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, ఇంకా అనేక స్టేషనుల గుడ్సు షెడ్డుల విస్తరణ ప్రతిపాదనలు మంజూరు చేయటం జరిగిందని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. ఎ. రామస్వామి నేడు ఇక్కడ చెప్పారు:

విజయవాడలోని రైల్వే బ్రిడ్జికింద సబ్-వే వెడల్పు చేయటాన్ని గురించి ప్రస్తావిస్తూ ఓవర్ బ్రిడ్జీలు, సబ్-వేలు వంటి పనుల ప్రాధాన్యతలను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించవలసి ఉందనీ, ఈ విషయంలో త్వరలో చర్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసి ఉందనీ శ్రీ రామస్వామి పేర్కొన్నారు.

గడచిన వెలల్లో విజయవాడ డివిజన్‌లోను ప్రధానంగావిజయవాడస్టేషనులోను వాగనులనున్న యివిరిస్థితి చెప్పుకోతగ్గంతగా అభివృద్ధి పొందిందని నేడు యిక్కడ రైల్వేల డిప్యూటీమంత్రి శ్రీ ఎస్. ఎ. రామస్వామి తెలియజేశారు.

విజయవాడ పట్టణ వాణిజ్య, పారిశ్రామిక మండలి సమర్పించిన మెమోరాండంకు సమాధానమిస్తూ, ఈఏడాది జూన్, ఆగస్టు వెలలో ఒక వెయ్యి ఇరవైఎనుల్ల వాగన్లు కోరబడితే, మూడువందల ఎనభై ఒక్క వాగనులు కేటాయించబడ్డాయనీ, అయిదువందల డెబ్బై ఆరు రిజిస్ట్రేషనులను వ్యాపారస్తులు రద్దుచేసుకున్నారనీ, యీబ్రేక్‌వొచ్చిన రిజిస్ట్రేషనులు సకాలంలో వాడుకోబడనందువ కోల్పోవటం జరిగిందనీ, చివరకు సెప్టెంబరు ప్రారంభంలో ఎనిమిది వాగనులు రిజిస్ట్రేషనులుమాత్రం మిగిలాయనీ, వివరించారు.

తమ అవసరాలకు మించి వాగనుల రిజిస్ట్రేషనను వ్యాపారస్తులు చేయవద్దనీ, ఆవిధంగా రైల్వే వాగనుల కరదికకు సహాయపడాలని, శ్రీ రామస్వామి విజ్ఞప్తి చేశారు.

విజయవాడ వాణిజ్య మండలివారు సమర్పించిన మెమోరాండంలో వివరించిన ఇతర అంశాలలోపాటు, ఈక్రింది ప్రధానాంశాలు పేర్కొనటం జరిగింది. గుంటూరు—తెనాలి—రేపల్లె—బ్రాంచిలైను లభివృద్ధి చేయాలి. విజయవాడ, బొంబాయి మధ్య సరాసరి రైళ్ళు నడపాలి, సరాసరిపోయే రైళ్ళలో విజయవాడవద్ద ఎక్కువ స్టేతరగతి బర్తులకు కోటా నిర్ణయించాలనీ, క్లెయిములుత్వరలోపరిష్కరించాలనీ, విజయవాడ వద్దఇతరస్టేషనులువద్దగూడ్సు షెడ్డునువిస్తరించాలనీ, వాగనులలోడింగ్‌కునిర్ణ, యించినట్టెలను పెంచాలని,కోరారు.కేంద్ర రైల్వేసంప్రదింపులకమిటీలో ఈ మండలికి ప్రాతినిధ్యం కలుగజేయాలని కోరారు.

మెమోరాండంలోని ఇతరఅంశాలకు సమాధానమిస్తూ, శ్రీ రామస్వామి తెనాలి—గుంటూరు మధ్య రైలుమార్గం అభివృద్ధికి ఏర్పాటు గలదనీ తెనాలి— రేపల్లె సెక్షన్‌మీద, స్టేషనులలో ప్రయాణికుల సౌకర్యాలు ఏర్పాటుగలదని చెప్పారు. గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బర్తులసంఖ్య పెంపుదల, విజయవాడ కాకినాడ మధ్య కలకత్తా మెయిల్‌కు ఒకపెట్టెను తగిలించే సావకాశం లేదంటూ, ఇంకా ఎక్కువగా నిర్మించటానికి వీలయే కోచీల నిర్మాణం జరుగుతోందనీ, అవి సిద్ధమైనప్పుడు ప్రయాణికులకు లభించేటట్లు చేయబడగలవనీ చెప్పారు.

విజయవాడ స్టేషనువద్ద 1952 లో జరిగిన దోపిడికి సంబంధించిన క్లెయిములను గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయంలో కోర్టులలో దావాలున్నాయనీ, కోర్టుల నిర్ణయాలకు రైల్వేశాఖ ఎదురుచూస్తోం దన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగాఆంధ్రప్రాంతంలో రైల్వేఆస్థిపై దాడుల కేసులు అనేకం పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడరాదని విజ్ఞప్తిచేశారు.

పట్టణం. మధ్యలో రైల్వే బ్రిడ్జికింద సబ్‌వే వెడల్పు విషయం ప్రస్తావిస్తూ ఓవర్‌బ్రిడ్జిలు సబ్‌వేలు వంటివాటి విషయంరాష్ట్రప్రభుత్వాలే పరిశీలించాలన్నారు.రాష్ట్రప్రభుత్వాలే వీటి విషయంలో ఏది ముందు, వెనుకనిర్ణయించ వలసి వుంటుందన్నారు. రాష్ట్రప్రభుత్వాలు పనులు ప్రాధాన్యతను నిర్ణయించిన తరువాత, పనులు త్వరితంగానాకామటానికి రాష్ట్ర ప్రభుత్వాలకు రైల్వే ఖర్చితంగా సహాయపడుతుం దన్నారు.

ఇటువంటివాటికి ఋణాలు కేటాయించటానికి ప్లానింగ్ కమీషన్ సిద్ధంగాఉన్నదనీ, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంకు ఈ కేటాయింపును వినియోగించుకోటానికి అవసరచర్యలు రాష్ట్రప్రభుత్వాలు తీసుకోవా లన్నారు. రోడ్లు, బ్రిడ్జీలు అభివృద్ధికిగాను ప్రత్యేకంగారైల్వేలుప్రయాణికరేట్లపు పెంచా లన్నారు..1958—,59 1957—58 సంవత్సరాలలో పదిహేనుకోట్ల రూపాయలు రైల్వేలు మూలధనేతరాయపి(అమొత్తంరాష్ట్రాలకు జమకట్టబడిందనీ, చెప్పారు. 1959—60 సంవత్సరానికి పదకొండుకోట్ల రూపాయలు త్వరలో రాష్ట్రాలకు అందజేయబడుతుందనీ, ఈ మొత్తం ఇరవైఆరుకోట్ల రూపాయలలో ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు మూటికి ఎనిమిదివంతున వాటా వస్తుందనీ, ఇందులకై ప్రత్యేకంగా ఏర్పాటు ఉందనీ, ఈ సబ్‌వే విషయంలో రాష్ట్రప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకోవాలనీ, శ్రీ రామస్వామి అన్నారు.

వాగనుల లోడింగ్‌కెము పెంచటానికి వీలుకాదనీ, ఈవిషయంలో రైల్వేలకు వ్యాపారస్తులు సహాయపడాలనీ కోరారు.

రైల్వే ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు

పరిశీలించగలమని శ్రీ రామస్వామి వివరణ

విజయవాడ, సెప్టెంబరు 4:—

దక్షిణ రైల్వే ఉద్యోగస్థుల సంఘం మంత్రి శ్రీ రామస్వామిగారికి అల్పాహారం విందు చేశారు. ఆంధ్ర శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. సుమారు దేవరకొండ కనకదుర్గం ఎంచేమాతరం గీతం గానంచేయడంతో కార్యక్రమం ప్రారంభమయింది. సంఘ అధ్యక్షులు శ్రీ సుబ్బరామయ్యగారు స్వాగతవచనాలు పలికి అధ్యక్షునీ, మంత్రిగారినీ పుష్పమాలాలంకృతులను చేశారు.

సహాయ కార్యదర్శి శ్రీ కె. సీతారామరావుగారు, మంత్రిగారికి వినతిపత్రం సమర్పించారు. అందులో బదిలీఅయే ఉద్యోగులకు సౌలుయం చేసే సాంప్రదాయాన్ని పునరుద్ధరించాలని తాత్కాలికంగా రైల్వేసనులకు నియమించే కార్మికులను శాశ్వతసిబ్బందిగా మార్చుకోవాలని, రైల్వే ఉద్యోగాలు ఉద్యోగస్థులపిల్లలకు ఒక ప్రత్యేక భాగం కేటాయించాలని కోరారు. పేకమీషను నివేదికను ప్రచురించాలను అడ్‌హాక్ ట్రిబ్యునల్ శిఫార్సును అమలుచేయాలని కోరారు. సెమ్యూయలు కూలీవారికి ఉద్యోగాభివృద్ధికూడాశాతములెక్కనే జరుపుటచేత, రైల్వేపనిలో ఎస్సియస్టీ తగ్గిపోవటానికి కారణం అవుతుందనీ చెప్పారు. ఉద్యోగస్థుల కార్యనిర్వహణనియమాలను సంస్కరించాలని కోరారు. పనినుండి తొలగించిన ఉద్యోగస్థుల అర్జీలను పునర్విచారించాలనీ, ఉద్యోగస్థుల సౌకర్యార్థం హాస్పిటల్సు, మంచాలసంఖ్య పెంచాలని కూడా కోరారు.

మంత్రి శ్రీ రామస్వామిగారు ఉద్యోగస్థుల సంఘం వినతిపత్రానికి సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఒక్క రక్షణశాఖ మినహాయిస్తేఅంతశాఖోద్యోగులకూ, రైల్వేఉద్యోగస్థులకూలాభ్యమయ్యే సదుపాయాలు విద్యలోనూ, ఆరోగ్యంలోనూ, గృహనిర్మాణంలోనూ తూలేవన్నారు. ప్రథమ ప్రణాళికక్రింద మూడులక్షల ఏభైవేల యిళ్ళు కట్టించి యిచ్చామన్నారు. డెభైఎనిమిది ఆస్పత్రులు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సదుపాయాలు రాష్ట్రప్రభుత్వశాఖలక్రిందకి రావాల్సినవైనా, తాము చేస్తున్నా మన్నారు. క్రిందటి సంవత్సరం, 13 కోట్ల అదనపు ఆదాయం చూపించినా, ఈ సంవత్సరంకూడా ఆవిధంగా చూపగలమనే ఆశ లేదన్నారు. కాని ప్రస్తుతం గూడ్సు, స్యాసింజరు రవాణా హెచ్చు కావడంచేత, యీ సంవత్సరంకూడా మిగులు బడ్జెట్టు కాగల మానవ లున్నవని అన్నారు. పేకమీషనునివేదిక ప్రచురణగూర్చి మాట్లాడుతూ నివేదిక ప్రచురించడంతో ప్రభుత్వంఆసిఫార్సులు నన్నిటినీ అమోదించదని భావించకూడదన్నారు. అడ్‌హాక్ ట్రిబ్యునల్ తీర్పు అమలు సంవత్సరమండుకు జరగకపోవటానికికారణం పేకమీషన్ సిఫార్సులతోకలిపి ఆలోచించి ఎంతవరకు ఆమోదయోగ్యమో, ప్రభుత్వం ఆలోచించవలసివుంటుందన్నారు. రైల్వేఉద్యోగస్థుల బిడ్డలకు ఉద్యోగాలు యిచ్చుట అనే ఆదారం సంఘఉద్యోగుల ప్రతిపదికపై కొత్తకులాలలోరూపొందించడం జరుగుతుందనీ, అయినా ప్రభుత్వం వీలయినంతవరకు రైల్వేసిబ్బంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం పట్ల సానుభూతి చూపగల దన్నారు. ప్రస్తుతం అమలులోనున్న ఉద్యోగనిర్వహణనియమాలను సంస్కరించాలనే కోరిక లేనివారే లేరనీ, కాని సాధ్యపడటంలేదని అన్నారు.

పనిలోనుండి తొలగించిన ఉద్యోగస్థుల అర్జీలను పునర్విచారణ జరపాలనే కోరికపై మాట్లాడుతూ, రైల్వేశాఖలో ఉన్నతోద్యోగులు కలిసి నేటి కటిననియమాలను ఏర్పరచారన్నారు. ఈ నియమాలను అమలుచేయటం మొదలుపెట్టిన దగ్గరనుండి ప్రమాదాలు తగ్గడం గమనించవల్సినవిషయమనీ, అందుచేత వాటిని త్రోసివుచ్చడం తగదనీ తనుభావిస్తున్నామన్నారు. అయితే, సరియైన విచారణ జరుపకుండా ఎవరిని పనినుండి తొలగించడంలేదని, ఎందుకంటే, ఒకవ్యక్తిని శిక్షగా బర్తరఫ్‌చేసినవుడు అతనుకాక అతని కుటుంబం పొందవలసిన బాధలనుకూడా మనస్సులో ఉంచుకొనే అధికారులు ఉద్యోగస్థులను శిక్షిస్తున్నారని, తను అదేవిధంగా ఒకటికి రెండుసార్లు యోచించకుండా చేయడంలేదని అన్నారు.

అధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావుగారు ఉపన్యసించి సభఅనంతరం వందనసమర్పణతోసభముగిసింది.

నెత్తురుతో ప్రమాణలేఖ

ప్రధాని నెహ్రూకు కలకత్తా విద్యార్థులు

కలకత్తా, సెప్టెంబర్ 3:—

ఏదైనా క్లిష్టపరిస్థితి యేర్పడితే ఎదుర్కోటానికి సిద్ధంగానున్నామని ఉత్తర కలకత్తాప్రాంతంలోని ఇరువదిమంది విద్యార్థులు ప్రధానమంత్రి నెహ్రూకు ఒక జాబు వ్రాశారు. వారి కృత నిశ్చయాన్ని తెలియబరచటానికిగాను, ఆ లేఖలో వారి నెత్తురుతో దస్కతులు చేశారు. పోల్ వాసియూఛత్ర నివాసానికి ఈ విద్యార్థులు చెందియున్నారు.

"భారతదేశ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోటానికి భారతీయులు సర్వస్వం త్యజించటానికి సన్నద్ధు లయారని మనం ప్రపంచానికి రుజువు చేయాలి. హిమాలయా సరిహద్దులనుదాటి కమ్యూనిస్టులను రాకుండాచేస్తే, ఆగ్నేయఆసియాకే కమ్యూనిస్టుల బెడద తప్పుతుంది" అని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

పశువుల అంటువ్యాధి నివారణ టీకాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 3—

ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో 1959 జూలైలో, వర్షాకాలంవల్ల కొంత అవరోధం ఏర్పడినా, పశువులకొచ్చే అంటువ్యాధి నివారణ స్కీము బాగానే అమలు పర్చబడింది. ఈ స్కీము క్రింద పనిచేసే ప్రత్యేకదళాలు 1,86,629వాక్సినేషనులు చేశారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన పని సెంట్రల్ రిన్‌డర్‌పెస్టు కంట్రోలు కమిటీకి సెక్రటరీ శ్రీ పి. ఎస్. బాబా తనిఖీచేశారు.

గుడివాడ మున్సిపల్ ఎన్నికలు

24 స్థానాలకు 144 మందిచే నామినేషన్ల దాఖలు

('ఆంధ్రప్రభ' విలేఖరి)

గుడివాడ, సెప్టెంబరు 4:—

గుడివాడ మున్సిపల్ కవున్సిలుకు జరుగనున్న ఎన్నికలకు 20 వార్డులనుండి, 24 స్థానాలకు 144 మంది అభ్యర్థులు 177 నామినేషన్ పత్రాలను ఇవ్వాళ రిటర్నింగు ఆఫీసరు శ్రీ డి. కమల విమ్లగారి యెదుట దాఖలు చేశారు.

పోటీచేస్తున్నవారిలో చైర్మన్, వైస్‌చైర్మన్ లతో సహా 19 మంది ప్రస్తుత కవున్సిలు సభ్యులు గలరు.

పోటీచేస్తున్నవారిలో ఈ క్రింది ప్రముఖులు గలరు. శ్రీయుతులు త్రివురనేని శివప్రసాదరావు, పెయ్యేటి వెంకట్రావు, చెరుకూరి సీర్షయ్య చౌదరి, డాక్టర్ త్రివురనేని వెంకటేశ్వరరావు, డా. నందివాడ విశ్వేశ్వరరావు, మాజీ చైర్మన్ కోగంటి వెంకటరత్నం, మూడెడ్ల రామారావు సభ్యులు గలరు.

పాలకొల్లు మున్సిపల్ ఎన్నికలలో తోడుకోడళ్ళకు పోటీ

("ఆంధ్రప్రభ" విలేఖరి)

పాలకొల్లు, సెప్టెంబరు 4:—

పాలకొల్లు మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలకు 17 వార్డులనుండి 20 స్థానాలకు 118 నామినేషన్లు రిటర్నింగు ఆఫీసరు శ్రీ ఆర్. రామానుజులు నాయుడుగారి యెదుట దాఖలు చేయబడ్డాయి.

నామినేషన్లు దాఖలుచేసినవారిలో పోటీలు ఇద్దరు తోడుకోడళ్ళ మధ్య,ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరుగుతున్నాయి.

శాసనసభ్యుడు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి మూడు వార్డులనుండి పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు.

నామినేషనులు దాఖలు చేసినవారిలో 15 మంది ప్రస్తుత కౌన్సిలు సభ్యులున్నారు. వైస్‌చైర్మన్ శ్రీ చోడిపెట్టి సూర్యారావు, మాజీ చైర్మన్లు శ్రీ పోలిపెట్టి వెంకటసుబ్బారావు, డాక్టరు ఎ. పి. గోపాలం, ప్రస్తుత వైస్ చైర్మన్ శ్రీ కరిమెరక రామనరసింహులు, మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందివాడ వెంకటరంగయ్య వర్తకవాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పాన్నాడ వెంకట్రామగుప్త గార్లు నామినేషన్లు దాఖలు చేసిన ప్రముఖులలో గలరు.

పోటీచేస్తున్న తోడుకోడళ్ళు శ్రీమతులు పాన్నాడ వాగరత్నం, పాన్నాడ లక్ష్మీనరసమ్మ. అన్నదమ్ములలో పోటీచేస్తున్నవారు శ్రీ బంగారు అప్పారావు శ్రీ బంగారు విశ్వనాథం.

యీ మున్సిపల్‌ఎన్నికలలో ఏ పార్టీకూడా బహిరంగంగా పోటీ చేయటంలేదు. సభ్యులందరూ స్వతంత్రులుగానే నామినేషన్లు దాఖలుచేశారు.

నామినేషన్ పత్రాల పరిశీలన సెప్టెంబరు 5, 7 తేదీలలో జరుగుతుంది. అంగీకరింపబడిన నామినేషన్ల తుదిజాబితా సెప్టెంబరు 9 వ ప్రకటింప బడుతుంది.

రాజమండ్రి

(మన విలేఖరి)

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 4—

ఈ నెలలో జరుగబోవు రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలలో 27 వార్డులలో 36 స్థానాలకు 150 మంది అభ్యర్థులు 320 అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు. అందులో 6 స్త్రీల స్థానాలకు 16 మంది, మూడు హరిజన స్థానాలకు 14 మంది చేశారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

వేల్పూరు, ఆగస్టు 31:—

వేల్పూరు మేజరుపంచాయితీకి సభ్యులుగా సర్వశ్రీ పోలేవల్లి బలరామమూర్తి, బండా వీర్రాజు, చంద్రు వెంకట్రామన్న, పెనుమర్తి వెంకట్రామన్న, వీరా బసవలింగం, దేవాని కోటిలింగం, రెడ్డి నరసింహస్వామి, పుట్టా నారాయణమూర్తి, నిమ్మంపూడి వెంక ట్రామన్న, గల్లి నరసింహులు, మల్లిపూడి రాజన్న, పీతాని సాంబమూర్తిగారలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. స్త్రీ సభ్యురాలిగా శ్రీమతి బర్రె జోగమ్మగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా శ్రీ పెనుమర్తి వెంకట్రామన్నగారు ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ బండా వీర్రాజుగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వీరవాసరం

భీమవరం, సెప్టెంబర్ 3:—

వీరవాసరం మేజరు పంచాయితీబోర్డు ఎన్నికలు ది. 31—8—58 తేదీన ఎలక్షను ఆఫీసరు శ్రీ తాతయ్యచౌదరిగారు జరిపించారు. సదరు పంచాయితీకి యీ దిగువసభ్యులు ఎన్నికయినట్లు ఎలక్షన్ ఆఫీసరు ప్రకటించారు.

1 వ వార్డు: శ్రీ ఎర్రంపెట్టి భద్రయ్య, 2వ వార్డు: శ్రీ సవరం అర్జునుడు, బిల్లాడి చిననింహాచలం (రిజర్వుడు) 3 వ వార్డు: శ్రీ చిలుకన వెంకట్రావు, 4 వ వార్డు: శ్రీ మద్దాల శ్రీరంగనాయకులు, 5వ వార్డు: శ్రీ లింగంపల్లి సుందర్రావు, 6 వ వార్డు: శ్రీ వర్రినీడి మూర్యారావు, శ్రీ అజ్జల రామయ్య, (రిజర్వుడు) 7 వవార్డు: శ్రీ బోసు నారాయణ ((ప్రస్తుత అధ్యక్షులు—పోటీలేదు.) 8 వ వార్డు: శ్రీ ఆదిరెడ్డి అప్పారావు, 9 వ వార్డు: శ్రీ పిరవల్లి సుబ్బారావు, 10 వ వార్డు: శ్రీ పెచ్చెట్టి వెంకట్రావు 11వ వార్డు: శ్రీ కర్రం ఆంజనేయులు.(మ.వి.)

మొగల్తూరు

పాలకొ